సాక్షి
ఏలూరు
ఆదివారం । 28 । మే । 2023



తుది దశకు భూ సర్వే

వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు–భూరక్ష పథకం కింద తాడేపల్లిగూడెం పట్టణంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన సర్వే తుది దశకు చేరుకుంది. 8లో ▸



ఎన్‌సీసీ ద్వారా క్రమశిక్షణ

ఎన్‌సీసీ ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవడతాయని 17వ ఆంధ్రా బెటాలియన్ కమాండెంట్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ రాకేష్ యాదవ్ అన్నారు. 8లో ▸



గంజాయి రవాణా.. వ్యక్తి అరెస్ట్

ఏలూరులో మోటార్‌సైకిల్‌పై గంజాయి రవాణా చేస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి, 24 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 8లో ▸

సచివాలయం.. సేవల నిలయం

ప్రజల ముంగిటే ప్రభుత్వ సేవలు

- అందుబాటులో 545 రకాల సేవలు
- ఉమ్మడి జిల్లాలో 1,140 సచివాలయాలు
- 9,410 మందికి శాశ్వత ఉద్యోగాలు
- 19,723 మంది వలంటీర్ల నియామకం
- నాలుగేళ్లలో ప్రభుత్వం సాధించిన అభివృద్ధి

జిల్లా	సచివాలయాలు	ఉద్యోగులు	వలంటీర్లు
ఏలూరు	605	5,045	10,523
పశ్చిమగోదావరి	535	4,365	9,200
మొత్తం	1,140	9,410	19,723

సాక్షి ప్రతినిధి, ఏలూరు: ప్రతి చిన్న పనికీ తహసీల్దార్ కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన పనిలేదు.. పింఛన్ కోసం ప్రభుత్వ కార్యాలయాల వద్ద పడిగాపులు పడాల్సిన పరిస్థితి అసలే లేదు.. మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యం లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిళ్లలోకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయి. ఇలా ఒకటి కాదు రెండు కాదు 545 రకాల సేవలను గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అందించడంతో పాటు ఠంచన్‌గా ప్రతి నెలా ఒకటో తారీఖునే ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. ఇదంతా సీఎం జగన్ నాలుగేళ్ల పాలనలో సచివాలయ వ్యవస్థ ద్వారా సాధించిన అభివృద్ధి.

ఉమ్మడి జిల్లాలో సూపర్ సక్సెస్

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఖర్చు లేకుండా, రోజుల తరబడి ఎదురుచూపులు, 30 నుంచి 40 కిలోమీటర్లు మండల కేంద్రానికి వెళ్లే పనిలేకుండా అన్ని సేవలు పల్లె ముంగిటకే తెచ్చారు. దీంతో పాటు వేలాది మంది యువతకు వారి సొంత ప్రాంతాల్లోనే ప్రభుత్వ కొలువుల అందించేలా అమలుచేసిన సచివాలయ వ్యవస్థ జిల్లాలో సూపర్ సక్సెస్ అయ్యింది. వీటిద్వారా తహసీల్దార్ కార్యాలయాలకు పని భారం తగ్గడంతో పాటు ప్రతి ఫిర్యాదు సిటిజన్ చార్ట్‌లో నిబంధనలకు అనుసరించి పూర్తి కావడం,



ఏలూరులోని తాపీమేస్త్రి కాలనీలోని వార్డు సచివాలయాల వద్ద ఉద్యోగులు

ఒకవేళ ఇబ్బందులున్నా వలంటీర్ల ద్వారా పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం సత్ఫలితాలనిస్తోంది.

దరఖాస్తు నుంచి ధ్రువీకరణ పత్రం వరకు..

సచివాలయాల ద్వారా 545 రకాల సేవలు అందుబాటులో ఉన్నాయి. కొత్త పెన్షన్ దరఖాస్తు మొదలు కొని భూసర్వేకు సంబంధించి ధ్రువీకరణపత్రం వరకూ అన్ని సచివాలయాల్లోనే పూర్తవుతున్నాయి. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, పెన్షన్లు, కుల ధ్రువీకరణ పత్రాలు, పన్నుల వసూళ్లు, బిల్లుల చెల్లింపులు, నవరత్న పథకాల దరఖాస్తులు, ఈకేవైసీ ఇలా సమస్త ప్రభుత్వ సేవలు ఇక్కడి నుంచే ప్రజలకు అందుతున్నాయి. 2019 అక్టోబర్ 2న ప్రారంభమైన సచివాలయ వ్యవస్థ విజయవంతంగా సాగుతోంది. ఏలూరు జిల్లాలో ఇప్పటివరకు సచివాలయాల ద్వారా 25,06,293 అర్జీలను పరిష్కరించారు. ఇప్పుడు కొత్తగా ఆధార్ సేవలను కూడా ఎంపిక చేసిన సచివాలయాల్లో అందిస్తున్నారు. పంచాయతీరాజ్ శాఖ, వెనుకబడిన తరగతులు, రెవెన్యూ, సర్వే, పౌరసరఫరాలు, దేవదాయ, గృహనిర్మాణం, వైద్య, పరిశ్రమ, కార్మిక, శాంతిభద్రతలు, విద్య, వ్యవసాయ, పశుసంవర్ధక, రవాణా, విద్యుత్, పర్యటక, యువజన, క్రీడ, మత్స్య, సాంకేతిక విద్య, గిరిజన, సాంఘిక, బీసీ, వాణిజ్యపనులు తదితర శాఖల పనులు సచివాలయాల ద్వారా అందుతున్నాయి.

29 వేల మందికి ఉపాధి

దేశంలోనే ఏ ఇతర రాష్ట్రంలో లేనివిధంగా జగన్ సర్కారు సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టి లక్షలాది మందికి ఉద్యోగావకాశాలు కల్పించింది. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో 9,410 మందికి మందికి శాశ్వత ప్రభుత్వ కొలువులు, 19,723 మంది వలంటీర్ల నియామకం ద్వారా మొత్తంగా ఏకకాలంలో 29,133 మందికి ఉద్యోగావకాశాలు కల్పించారు. ఇటీవల సచివాలయ ఉద్యోగులకు ప్రొబిషనరీ కూడా డిక్లేర్ చేయడంతో శాశ్వత ప్రభుత్వ ఉద్యోగులుగా మారారు.

నిరుద్యోగులకు ఉద్యోగాలు



గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడంతో పాటు ప్రజలకు నేరుగా సేవలందించేందుకు మార్గం సుగమమైంది. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందుతున్నాయా లేదా అని చూసే వెసులబాటు కలుగుతుంది. నేరుగా సచివాలయాలను సందర్శించి ప్రజలకు అందుతున్న లబ్ధి గురించి పరిశీలించే అవకాశం ఏర్పడింది.

– వె.ప్రసన్న వెంకటేష్, కలెక్టర్, ఏలూరు జిల్లా

గ్రామస్థాయిలోనే ఉపాధి



గ్రామాల్లోనే ప్రజలకు సేవలు అందుతున్నాయి. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకు చేరుతుంది. నిరుద్యోగులకు సైతం గతంలో ఎన్నడూ లేనివిధంగా ఉద్యోగాలు కల్పించారు. ప్రజల అభివృద్ధిని, ప్రజలకు అందుతున్న సంక్షేమాన్ని నేరుగా సమీక్షించే వెసులుబాటు కలిగింది.

– పి.ప్రశాంతి, కలెక్టర్, పశ్చిమగోదావరి

సొంతూరులో ఉద్యోగం



పీజీ చదివిన నేను పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేవాడిని. సచివాలయ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల కావడంతో తొలి ప్రయత్నంలోనే సొంతూరులోనే ఉద్యోగం సాధించాను. ఇటీవలే ప్రొబిషనరీ పీరియడ్ పూర్తి చేసుకుని పర్మినెంట్ ఉద్యోగిగా మారాను. ప్రజలకు సేవలందిస్తున్నాననే సంతృప్తితో పాటు సొంత ప్రాంతంలో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేయడం ఆనందంగా ఉంది.

– చెన్నాపురపు శివరామ్, 38వ డివిజన్ వెల్ఫేర్ సెక్రటరీ, ఏలూరు

ప్రభుత్వ కొలువు నా కల



నేను బీటెక్ పూర్తి చేసి ఓ ప్రైవేటు కంపెనీలో చిన్నపాటి ఉద్యోగం చేసేవాడిని. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే కల ఉండేది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత సచివాలయ వ్యవస్థను తీసుకు వచ్చి ఉద్యోగాలు భర్తీ చేయడంతో నాకు విలేజ్ సర్వేయర్‌గా ఉద్యోగం వచ్చింది. ప్రభుత్వ ఉద్యోగం అందులోనూ స్థానికంగా లభించడం చాలా సంతోషంగా ఉంది.

– కేతా స్వామి, విలేజ్ సర్వేయర్, వేంద్ర సచివాలయం, పాలకోడేరు మండలం

న్యూస్‌రీల్

చినవెంకన్న సేవలో హైకోర్టు న్యాయమూర్తి



న్యాయమూర్తి సుజాతకు వేద ఆశీర్వచనాన్ని అందిస్తున్న ఆలయ ప్రధానార్చకులు

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల చినవెంకన్న ఆలయాన్ని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.సుజాత శనివారం రాత్రి సందర్శించారు. కుటుంబసమేతంగా ఆలయానికి విచ్చేసిన ఆమెకు ముందుగా దేవస్థానం అధికారులు, అర్చకులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో అర్చకులు, పండితులు ఆమెకు శ్రీవారి శేషవస్త్రాన్ని కప్పి, వేద ఆశీర్వచనాన్ని పలికారు. ఆలయ ఏఈఓ ఆర్.లక్ష్మణస్వామి చినవెంకన్న మెమెంటోను, ప్రసాదాలను అందజేశారు.

ఈవీఎం గోదాము పరిశీలన



గోడౌన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

ఏలూరు(మెట్రో): ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎం) భద్రతపై ఏలూరు కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును శనివారం కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు. ఈవీఎం, వీవీ ప్యాట్ రక్షణ, భద్రతను తనిఖీ చేశారు. అలాగే వీవీప్యాట్ గోదాముకు వేసిన సీళ్ల భద్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నామన్నారు. కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది కె.లక్ష్మీనారాయణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ టీఎల్‌వీఎస్ ప్రసాద్, ఐటీపర్సన్ జి.రాజేష్ ఉన్నారు.

తాడేపల్లిగూడెం ఇన్‌చార్జి ఆర్డీఓగా సూర్యతేజ



ఎం.సూర్యతేజ, సబ్ కలెక్టర్

తాడేపల్లిగూడెం: తాడేపల్లిగూడెంలో నూతనంగా ఏర్పాటైన రెవెన్యూ డివిజన్‌కు ఇన్‌చార్జి ఆర్డీఓను నియమిస్తూ కలెక్టర్ పి.ప్రశాంతి శనివారం ఉత్తర్వులు ఇచ్చారు. నరసాపురం సబ్‌కలెక్టర్ ఎం.సూర్యతేజను తాడేపల్లిగూడెం ఇన్‌చార్జి ఆర్డీఓగా నియమించారు. నూతన ఆర్డీఓ వచ్చేవరకూ సూర్యతేజ ఇక్కడ విధులు నిర్వర్తిస్తారు.

ప్రత్యేక తరగతుల పరిశీలన



ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న డీఈఓ

వీరవాసరం: స్థానిక ఎంఆర్‌కే ఉన్నత పాఠశాలలో పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక (రెమెడియన్) తరగతులను డీఈఓ ఆర్.వెంకటరమణ శనివారం పరిశీలించారు. తరగతులకు 110 మంది విద్యార్థులకు 45 మంది మాత్రమే హాజరుకావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులంతా హాజరయ్యేలా చూడాలని హెచ్‌ఎం బి.ప్రభామంజరిని ఆదేశించారు. శృంగవృక్షం, విస్సాకోడేరు, గొరగనమూడి హైస్కూళ్లలో తరగతులు పరిశీలించామన్నారు. అనంతరం ఎంఆర్‌కే హైస్కూల్‌లోని జేవీకే-4 స్టాక్ పాయింట్లను తనిఖీ చేసి జగనన్న విద్యా కానుక సామగ్రిని పరిశీలించారు.

త్వరితగతిన నాడు-నేడు పనులు

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశం

ఏలూరు(మెట్రో): జిల్లాలో మనబడి నాడు-నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో శనివారం నాడు-నేడు పనులపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనులకు అనువైన వేసవి ముగిసేలోపు నాడు-నేడు పనులు కింద చేపట్టిన అదనపు తరగతి గదులు, కిచెన్‌షెడ్‌లు, టాయిలెట్‌లు, ప్రహరీ గోడలు తదితర నిర్మాణాలను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. టాయిలెట్లకు నీటి సౌకర్యం తప్పనిసరిగా కల్పించాలన్నారు. పాఠశాలలు తిరిగి తెరుచుకునే లోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నాణ్యతా ప్రమాణాలను హెచ్‌ఎంలు పర్యవేక్షించాలన్నారు. నిర్మాణ సామగ్రిని విద్యార్థుల ఆటస్థలాలకు దూరంగా ఉంచాలన్నారు. నాడు-నేడు పనుల పరిశీలనలో తల్లిదండ్రుల కమిటీలను కూడా భాగస్వాములు చేయాలని సూచించారు. పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. బిల్లులను అప్‌లోడ్ చేయడంలో తాత్సారం చేసే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ ఇంజినీర్లు చంద్రభాస్కర్‌రెడ్డి, సత్యనారాయణ, డీఈఓ రవిసాగర్, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ రమాదేవి, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

కులీ కుతుబ్‌షా కాలం నాటి శాసనాలు

- నిర్ధారించిన పురాలిపి నిపుణులు
- దొండపాడు స్తంభ శాసనాలకు లభించిన పరిష్కారం





దొండపాడులో లభించిన స్తంభ శాసనంపై తెలుగు, పర్షియన్ భాషల్లో రాసి ఉన్న శాసనాలు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక దొండపాడులోని ఒక తోటలో గతంలో లభించిన స్తంభ శాసనాలకు పరిష్కారం లభించింది. నగరానికి చెందిన పురావస్తు ప్రేమికుడు బీకేఎస్ఆర్ అయ్యంగార్ తెలిపిన వివరాల ప్రకారం.. దొండపాడులోని ఒక తోటలో గతంలో స్తంభ శాసనాలను గుర్తించారు. ఒకే స్తంభంపై పర్షియన్ (పార్సీ) భాషలో ఒక వైపు, మరో వైపు తెలుగు భాషలో శాసనాలు లిఖించి ఉన్నాయి. అయితే తెలుగుతో పాటు పర్షియన్ భాషలో లిఖించిన ఈ శాసనాలను తెలుసుకోవడం సాధారణ పౌరులకు సాధ్యం కాలేదు. దీనిపై అయ్యంగార్ పురావస్తు శాఖకు సమాచారం అందించారు. కేంద్ర పురావస్తు శాఖకు చెందిన పురాలిపి నిపుణులు స్పందించి ఈ శాసనాలను పరిష్కరించడానికి పూనుకున్నారు. పర్షియన్ భాషలో ఉన్న శాసనాన్ని పరిష్కరించడంతో పాటు తెలుగులోని శాసనాన్ని పరీక్షించారు. పురాలిపి నిపుణులు ఇచ్చిన నివేదిక ప్రకారం 1556లో అప్పటి ఢిల్లీ పాలకుడు ఇబ్రహీం కులీ కుతుబ్‌షా ప్రతినిధిగా ఏలూరు ప్రాంతంలో పాలన చేస్తున్న అజాంఖాన్ పండ్ల తోటను ఏర్పాటుచేసిన సమయంలో ఈ శాసనాలు చెక్కించారని, సూర్యచంద్రులు ఉన్నంత కాలం ఈ తోట ఈ ప్రాంతంలోని హిందువులు, ముస్లింలకు పండ్లు అందించేలా చర్యలు తీసుకోవాలని శాసనంలో ఉన్నట్లు నిపుణులు తెలిపారు. దీనిపై అయ్యంగార్ మాట్లాడుతూ ఈ తోటలో పరిశోధన చేస్తే మరిన్ని పురాతన శాసనాలు, పురాతన వస్తువులు లభించే అవకాశం ఉందని ఇందుకోసం పురావస్తు శాఖ అధికారులు ప్రయత్నం చేయాలని కోరారు. అలాగే ప్రస్తుతం లభించిన స్తంభ శాసనాన్ని, ఈ ప్రాంత చారిత్రక ఆధారాన్ని కాపాడటానికి కలెక్టర్ చర్యలు తీసుకుని, ఈ శాసనాన్ని ఏలూరులో ఏర్పాటు చేస్తున్న మ్యూజియంలోకి తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

దైవ దర్శనానికి వెళ్లి వస్తూ..

- అదుపుతప్పిన కారు
- నలుగురికి గాయాలు



నాచుగుంట వద్ద అదుపు తప్పిన కారు



క్షతగాత్రులను అంబులెన్సులో తరలిస్తున్న దృశ్యం

ఉంగుటూరు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని అయినవిల్లిలో దైవ దర్శనం చేసుకుని తిరిగి వెళుతుండగా మార్గమధ్యంలో జాతీయరహదారిపై నాచుగుంట వద్ద కారు అదుపుతప్పిన ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి.. అయినవిల్లి నుంచి గుడివాడ వెళుతున్న కారు నాచుగుంట రేవు సమీపించే సరికి అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో కారు నడుపుతున్న తమ్మన రాజేష్ (డ్రైవర్), అతడి తల్లి నాగలక్ష్మి, నతుకుల ఉపేంద్ర అతని తండ్రి సుబ్బారావుకు గాయాలయ్యాయి. వీరిని హైవే అంబులెన్సులో తాడేపల్లిగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు. వీరితో పాటు మరో చిన్నారి, మహిళ కారులో ఉన్నా వారికి ఎటువంటి గాయాలు కాలేదు. వీరంతా గుడివాడు, నూజివీడు ప్రాంతాల నుంచి అయినవిల్లికి దైవ దర్శనానికి వెళ్లారు. డ్రైవర్ కునికపాట్లు పడటంతోనే ప్రమాదం జరిగిందని తెలిసింది. చేబ్రోలు ఎస్సై స్వామి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఏపీ జేఏసీ సదస్సు



సదస్సులో మాట్లాడుతున్న జేఏసీ అధ్యక్షుడు బొప్పరాజు

ఏలూరు టౌన్: ఏలూరులో టుబాకో మర్చంట్స్ ఫంక్షన్ హాల్‌లో ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మూడో ప్రాంతీయ సదస్సును ఏలూరు జిల్లా చైర్మన్ కె.రమేష్‌కుమార్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదర్‌రావు ముఖ్య అతిథులుగా ప్రసంగించారు. ఉద్యోగుల సమస్యలపై నిజాయితీగా ఉద్యమం చేస్తున్నామన్నారు. సదస్సులో ఏపీ జేఏసీ అమరావతి స్టేట్ అసోసియేషన్ చైర్మన్ టీవీ ఫణిప్రరాజు, కోశాధికారి వీవీ మురళీకృష్ణనాయుడు తదితరులు ఉన్నారు. తొలుత పాతబస్టాండ్ సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారీ ర్యాలీ చేశారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో ఎస్పీ మేరీ ప్రశాంతి, ఏఎస్పీ భాస్కరరావు

ఏలూరు టౌన్: విద్యార్థులు చదువుల్లో మరింత రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి అన్నారు. ఏలూరు అమీనాపేటలోని సురేష్‌చంద్ర బహుగుణ ఇంగ్లిష్ మీడియం పోలీస్ స్కూల్‌లో చదివి పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 23 మంది విద్యార్థులకు ప్రసంశా పత్రాలు అందజేశారు. ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో స్కూల్ టాపర్ గంటా సాయిసాత్విక్‌కు రూ.5 వేల నగదు ప్రోత్సాహక బహుమతితో పాటు మిగిలిన వారికి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతో ఉన్నత స్థాయికి చేరుకుని దేశాభివృద్ధికి తోడ్పడాలన్నారు. విద్యార్థులు కొల్లి లవ్యశ్రీ, వి.యశ్వంత్‌సాయి, కాశీ హరీష్, అన్నప్రగడ జశ్వంత్, షేక్ హాఖీల్, నంగి కావ్యశ్రీ, గిడుతూరి మంజు భార్గవి, షేక్ ఫాతిమా ఉన్నిసా, సువిధ హేమంత్, కొల్లేటి నిఖిల్ పవన్ తేజ, గొడుగుపాటి నిఖితశ్రీ, కొత్త శ్రీకళ్యాణి, శ్రావణి, హోలిమెట్ల శ్రావణి, లావణ్య, మనీషా, పాల మౌనిక, పోతునూరి ప్రశాంత్, కలిగొట్ల శ్రీవైష్ణవి, మఠం వీర్రాజు, దాసరి బాలకృష్ణ, పి.కామక్షి, భూక్య భవానీకు ఆమె ప్రశంసా పత్రాలు అందజేశారు. ఏఎస్పీ ఎంజేవీ భాస్కరరావు, ఎస్‌బీ సీఐ ఎం.సుబ్బారావు, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ట్రావెల్స్ బస్సు ఢీకొని యువకుడి దుర్మరణం


ఘటనా స్థలంలో షరోన్ మృతదేహం

ఆకివీడు: జాతీయ రహదారిపై ఉప్పుటేరు వంతెన వద్ద ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో ఓ యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. వివరాలిలా ఉన్నాయి. విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నంకు చెందిన జాన్ షరోన్ (17) ఇటీవల ఇంటర్ పూర్తి చేసి విశాఖపట్టణంలో ఎయిర్ ఫోర్స్‌లో శిక్షణకు ఎంపికయ్యాడు. ఈ క్రమంలో విశాఖపట్టణం నుంచి రైలులో శనివారం బయలుదేరి ఆకివీడు స్టేషన్‌లో దిగాడు. కృష్ణా జిల్లా తాడినాడకు చెందిన స్నేహితుడు విజయబాబుతో కలిసి అతని ఇంటికి వెళ్లేందుకు మోటార్‌సైకిల్‌పై బయలుదేరారు. షరోన్ మోటార్‌సైకిల్ నడుపుతున్నాడు. ఉప్పుటేరు వంతెన సమీపంలో మలుపు వద్దకు వచ్చేసరికి కైకలూరు నుంచి ఆకివీడు వైపు వేగంగా వస్తున్న ట్రావెల్స్ బస్సు మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టగా, కింద పడిన షరోన్ పైనుంచి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో షరోన్ ఘటనా స్థలంలోనే మృతి చెందగా, స్నేహితుడు విజయబాబుకు తీవ్రగాయాలయ్యాయి. అతనిని 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఎస్సై కె.రాజారెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం తీరును పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలాన్ని ఎస్పీ రవిప్రకాష్, డీఎస్పీ శ్రీనాథ్ పరిశీలించారు.

తుది దశకు భూహక్కు సర్వే

- పైలెట్ ప్రాజెక్టుగా తాడేపల్లిగూడెంలో సర్వే
- జులై 2న హక్కు పత్రాల పంపిణీకి ఏర్పాట్లు

తాడేపల్లిగూడెం: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూసురక్ష పథకం కింద జిల్లాలోని తాడేపల్లిగూడెం పట్టణంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన సర్వే తుదిదశకు చేరుకుంది. గ్రౌండ్ ట్రూటింగ్ దగ్గర నుంచి డ్రోన్ మ్యాపింగ్, డ్రోన్ సర్వేతో ఇమేజ్ మ్యాపింగ్ వంటి ప్రక్రియలు దాదాపుగా పూర్తయ్యాయి. మొత్తం వివరాలను కంప్యూటరీకరణ చేస్తున్నారు. అభ్యంతరాలున్న ఆస్తుల వివరాలను వీడియో మ్యాపులను ట్యాబులలోకి పంపించి పరిశీలన చేస్తున్నారు. హక్కు పత్రాలను ముద్రించి యజమానులకు అందజేసేందుకు సిద్ధం చేస్తున్నారు. జులై రెండోతేదీన రాష్ట్రంలో ఈ పథకం కింద తాడేపల్లిగూడెం, రేపల్లె మునిసిపాలిటీలలో లబ్ధిదారులకు వీటిని అందజేయనున్నారు. రాష్ట్రంలో మొత్తం 50 లక్షల ఆస్తులకు సంబంధించి రీసర్వే ప్రక్రియ చేసి హక్కుపత్రాలు అందజేయనుండగా, ఈ క్రమంలో తాడేపల్లిగూడెం మునిసిపాలిటీలో వీటి పంపిణీకి సర్వే అధికారులు, వార్డు ప్లానింగ్ రెగ్యులేషన్ కార్యదర్శులు కంప్యూటరీకరణ, ట్యాబ్‌లలో సమాచారం నిక్షిప్తం చేయడం వంటి పనుల్లో నిమగ్నమయ్యారు.

తాడేపల్లిగూడెంలో 30 వేల ఆస్తులు

తాడేపల్లిగూడెం మునిసిపాలిటీలో మొత్తం 30 వేల ఆస్తులకు గాను రీసర్వే పూర్తయ్యింది. వ్యవసాయ, ఖాళీ స్థలాలకు సంబంధించి కొంత సర్వే పెండింగ్‌లో ఉంది. ప్రతిపాదిత విలీనగ్రామాలు మినహా పట్టణ విస్తీర్ణం 23.80 చదరపు కిలోమీటర్లు కాగా, 35 వార్డులలో ఉన్న మొత్తం ఆస్తుల విస్తీర్ణం 5,900 ఎకరాలు ఉంది. అలాగే వ్యవసాయ భూములు 2,050 ఎకరాల్లో, అభివృద్ధి చెందిన ఆస్తులు కలిగిన ప్రాంతం 2,350 ఎకరాల్లో, ప్రభుత్వ భూములు 1,500 ఎకరాల్లో ఉన్నట్లు తేల్చారు. గ్రౌండ్‌ట్రూటింగ్ నుంచి హక్కుపత్రాల తయారీ వరకు దాదాపుగా ప్రక్రియ పూర్తయ్యింది. డ్రోన్ సర్వేలో చెట్లు లాంటివి అడ్డువస్తే అలాంటి ఆస్తులకు జీపీఎస్ రోవర్లతో మ్యాపింగ్ చేశారు. రోవర్ల మ్యాపింగ్‌కు అవకాశం లేని ఆస్తులను క్వాంటమ్ జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం (క్యూజీఐఎస్) పద్ధతిలో గుర్తిస్తున్నారు. ఖాళీస్థలాలు, ఇతర ప్రాంతాలలో నివాసం ఉంటూ అందుబాటులోనికి రాని ఆస్తులు విస్తీర్ణంలో 20 శాతం వరకు ఉన్నాయి. వార్డు సచివాలయాలు, వలంటీర్ల ద్వారా ఆయా యజమానులకు సమాచారం అందిస్తున్నారు.


రీ సర్వే రికార్డులను కంప్యూటరీకరణ చేస్తున్న ప్లానింగ్ కార్యదర్శులు


రోవర్‌తో పట్టణంలో పాయింట్లు తీస్తున్న వార్డు ప్లానింగ్ కార్యదర్శులు

జూన్ 30 నాటికి హక్కు పత్రాల ముద్రణ

పట్టణంలో ఉన్న 30 వేల ఆస్తులకు సంబంధించి రీ సర్వే పూర్తి చేసిన ఆస్తులకు గాను ఆయా యజమానులకు జూన్ ఒకటి నుంచి 15 వరకు ఆస్తుల మ్యాప్‌లతో పాటు నోటీసులు ఇవ్వనున్నారు. జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు హక్కు పత్రాల ముద్రణ, జులై రెండో తేదీన పంపిణీ చేయడానికి ఏర్పాట్లు సాగుతున్నాయి. సమగ్ర సమాచారం ట్యాబ్‌లలో నిక్షిప్తం చేయడానికి గాను ప్లానింగ్ కార్యదర్శులకు శిక్షణ పూర్తి చేశారు. మొత్తం వివరాలను కంప్యూటరీకరణ చేస్తున్నారు.

బార్‌కోడ్ ఆధారం

ఆస్తుల వివరాలను ఇక యజమానులు తెలుసుకోవాలంటే హక్కుపత్రాలపై ఉన్న బార్‌కోడ్ స్కాన్ చేస్తే చాలు సమాచారం వస్తుంది. అర్బన్ ల్యాండ్ ప్రోపర్టీ పార్సిల్‌లో మ్యాప్‌తో పాటు ఉన్న పార్సిల్ నంబర్‌ను వార్డు సచివాలయాలకు చెబితే ఆస్తుల వివరాలు తెలుసుకునే వెసులుబాటు ఉంది.

హద్దులకు సర్వేరాళ్లు

రీ సర్వేలో భాగంగా గ్రామీణ ప్రాంతంలో ఆస్తులకు సరిహద్దులలో వ్యవసాయ భూములకు, ప్రభుత్వ భూములకు సర్వే రాళ్లను వేస్తారు. పంచాయతీరాజ్ విభాగం, రెవెన్యూ విభాగాలను ఈ ప్రక్రియను చూస్తున్నాయి. సర్వే రాళ్లు వేసే బాధ్యతను అన్ని ఆస్తుల సరిహద్దులకు మునిసిపాలిటీ తీసుకుంది. పట్టణంలో ఈ ప్రక్రియను వేగవంతం చేసే పనిలో పట్టణ సర్వేయర్‌తో పాటు, వార్డు రెగ్యులేషన్ ప్లానింగ్ కార్యదర్శులతో పాటు, వీఆర్‌ఓలతో కలిసి 50 మంది పనిచేస్తున్నారు.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు
1,149 మంది గైర్హాజరు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో శనివారం నిర్వహించిన ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఏలూరు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాల పరిధిలో ఏర్పాటు చేసిన 69 కేంద్రాల్లో 20,782 మంది విద్యార్థులకు గాను 19,633 మంది హాజరు కాగా, 1,149 మంది గైర్హాజరయ్యారు. ఉదయం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు గణితం -1బీ, జువాలజీ -1, హిస్టరీ-1, మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు గణితం -2బీ, జువాలజీ -2, హిస్టరీ -2 పరీక్షలు నిర్వహించారు.

ప్రథమ సంవత్సరం..

ప్రథమ సంవత్సరం పరీక్షలకు ఏలూరు జిల్లాలో 24 కేంద్రాల్లో 4,661 మంది జనరల్ విద్యార్థులకు గాను 4,441 మంది హాజరు కాగా 220 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 292 మందికి గాను 243 మంది హాజరు కాగా 49 మంది గైర్హాజరయ్యారు. పశ్చిమగోదావరి జిల్లాలో 34 కేంద్రాల్లో 8,677 మంది జనరల్ విద్యార్థులకు గాను 8,321 మంది హాజరు కాగా 356 మంది గైర్హాజరయ్యారు. 357 మంది ఒకేషనల్ విద్యార్థులకు గాను 301 మంది హాజరు కాగా 56 మంది గైర్హాజరయ్యారు. తూర్పుగోదావరి జిల్లాలో 11 కేంద్రాల్లో 2,122 మంది జనరల్ విద్యార్థులకు గాను 2,036 మంది హాజరు కాగా, 86 మంది గైర్హాజరయ్యారు. 181 మంది ఒకేషనల్ విద్యార్థులకు గాను 161 మంది హాజరు కాగా, 20 మంది గైర్హాజరయ్యారు.

ద్వితీయ సంవత్సరం..

ద్వితీయ సంవత్సరం పరీక్షలకు ఏలూరు జిల్లాలో 24 కేంద్రాల్లో 1,305 మంది జనరల్ విద్యార్థులకు గాను 1,194 మంది హాజరు కాగా, 111 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 188 మందికి గాను 106 మంది హాజరు కాగా 82 మంది గైర్హాజరయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లాలో 34 కేంద్రాల్లో 2,298 మంది జనరల్ విద్యార్థులకు గాను 2,147 మంది హాజరు కాగా 151 మంది గైర్హాజరయ్యారు. 209 మంది ఒకేషనల్ విద్యార్థులకు గాను 182 మంది హాజరు కాగా 27 మంది గైర్హాజరయ్యారు. తూర్పుగోదావరి జిల్లాలో 11 కేంద్రాల్లో 418 మంది జనరల్ విద్యార్థులకు గాను 380 మంది హాజరు కాగా 38 మంది గైర్హాజరయ్యారు. 74 మంది ఒకేషనల్ విద్యార్థులకు గాను 67 మంది హాజరు కాగా ఏడుగురు గైర్హాజరయ్యారు. ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని, ఎక్కడా ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి కె.చంద్రశేఖరబాబు చెప్పారు.

31, జూన్ 1న 'ఖేలో ఇండియా' ఎంపిక పోటీలు

ఎంపికైన క్రీడాకారులకు ఏడాది పాటు ఉచిత శిక్షణ

ఏలూరు రూరల్: ఏలూరులోని స్టేట్ లెవెల్ ఖేలో ఇండియా సెంటర్‌లో మే 31, జూన్ 1వ తేదీన క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు సెంటర్ ఇన్‌చార్జి డి.వినాయక్‌ప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియంలో అండర్-14, 16, 18 విభాగాల్లో అథ్లెటిక్స్‌లో బాలబాలికలకు, వెయిట్‌లిఫ్టింగ్ అంశంలో బాలికలకు మాత్రమే ఎంపిక పోటీలు చేపడతామన్నారు. ఆసక్తి కలిగిన బాలబాలికలు గెజిటెడ్ ఆఫీసర్‌తో ధ్రువీకరించిన 10వ తరగతి మార్కుల జాబితా లేదా తహసీల్దార్ జారీ చేసిన జనన ధ్రువీకరణపత్రం, ఆధార్, 3 పాస్‌పోర్టు సైజు ఫొటోలు, డాక్టర్ జారీ చేసిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌తో పాటు క్రీడల్లో సాధించిన సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు. ఎంపికైన క్రీడాకారులకు ఉచిత హాస్టల్, భోజన వసతి, స్పోర్ట్స్ కిట్, స్కూల్ ఫీజు కోసం రూ.1000, వ్యక్తిగత బీమా అందించి అనుభవం కల్గిన కోచ్‌లతో క్రీడల్లో ఏడాది పాటు శిక్షణ అందిస్తామని పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం 98853 12356 నంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

- **ONE SITTING:** 10th, 12th, B.A, B.Com., B.Sc., M.A., M.Com, M.Sc, B.Ed, BBA, BCA, MBA, MCA, Nursing, Pharmacy, Dip in Vet, B.Tech., from Recog. University in India (for Discontinued) ✆ : 73383 76874 [R-05]

COACHING

- Long Term Coaching to CA Foundation along with Intermediate in Andhra Loyola College, VJA. Classes commence from 29th June 2023. Hostel facility available. Interested Students pls contact. ✆ 94927 31359 [B-127]

Real Estate

PLOT FOR SALE

- ఏలూరు ఆర్.ఆర్. పేట మాగంటి వారి వీధి డి.మార్ట్ దగ్గర గాంధీబొమ్మ దగ్గరలో 255చ॥గ॥ తూర్పు పెసింగ్ స్థలం అమ్మకంనకు కలదు. సంప్ర: 96180 52619 [P- 839]
- ఏలూరు బోగాపురం విజ్ఞాన్ గ్రీన్ పీల్డ్ స్కూల్ ఎదురుగా తూర్పు, పడమర, ఉత్తరం కార్నర్ 816గ॥ (105×70) స్థలం, హైవేకి 2వ బిట్ అమ్మబడును. 98481 27504 [G-6766]
- తాడేపల్లిగూడెం కొండయ్య చెరువు దగ్గరలో మున్సిపల్ హైస్కూల్ ప్రక్కన తూర్పు ఫేసింగ్ బిల్డింగ్ 360 చ॥గ॥లు స్థలం అమ్మబడును. ఫోన్ : 73375 74408 [V-1914]
- ఏలూరు టౌన్‌లో ప్లాట్ అమ్మబడును. 180 గజాలు DTCP లేఅవుట్ అంబికా నగర్, (బీడి కాలనీ), తంగెళ్లమూడి. ఏలూరు. సంప్ర: ఫోన్ : 9000005736. [H-780857]
- 25 సెంట్లు భూమి 4 లక్షలు మాత్రమే. ప్రకాశం జిల్లా, పొదిలి - కనిగిరి పరిసర ప్రాంతాలలో మెయిన్ రోడ్ ఫేస్ వెంచర్ నందు, ఫ్రీ రిజిస్ట్రేషన్ & పట్టాదారు పాసు బుక్ కూడా ఇప్పించబడును. ఫోన్ : 99669 66796 [V-1911]

FLAT FOR SALE

- ఏలూరు కొత్తపేట సబ్బవరపువారి వీధిలో శ్రీ హరిహర నిలయం న్యూ అపార్ట్‌మెంట్స్‌లో రెడీ టూ ఆక్యుపై ఈస్ట్ & వెస్ట్ ఫేస్ 3 BHK Flats 1438 Sft 42 Lakh అమ్మబడును. ఫోన్: 94901 72062 [V-1916]
- ఏలూరు శాంతినగర్ మెయిన్‌రోడ్ ఫిరంగులదిబ్బ హనుమాన్ గుడి వద్ద, 3BHK, 4th Floor 3 years old, తూర్పు ఫేసింగ్ గల 1600 Sft Flat అమ్మకమునకు కలదు. ఫోన్: 82476 32961 [V-1908]

LAND FOR SALE

- తాడేపల్లిగూడెం దగ్గర పెదతాడేపల్లి, రామన్నగూడెం లో తూర్పు పేసింగ్ 320 చ॥గ॥ 400 చ॥గ॥ స్థలములు అమ్మబడును.సంప్ర: 79939 16039, 79895 93135 [P-1214788]

- తణుకు వేల్పూరు రోడ్ లక్ష్మీ థియేటర్ దగ్గర గుమ్మళ్ళ వారి వీధిలో ఉత్తరం ఫేసింగ్ 31.5×72 మొత్తం 248 చ॥గ॥లు స్థలం అమ్మకమునకు కలదు. సంప్ర: 96428 68789 [P-1233527]

TO-LET

- ఏలూరు-వేగవరం-గోపన్నపాలెం మెయిన్ రోడ్డుకి అతిసమీపంలో కేంద్రీయ విద్యాలయంలో చదువుతున్న పిల్లల కుటుంబాలకు అన్ని వసతులతో ఆహ్లాదకరమైన వాతావరణంలో E/F ఫ్యామిలీ పోర్షన్స్ అద్దెకు కలవు. 8919713128. [C-1161248]

SITE FOR SALE

- పశ్చిమ గోదావరి జిల్లా, నర్సాపురం పట్టణంలో రాయపేట నందు సుమారు 900 చ॥గ॥ల పాత ఇంటితో ఉన్న 60 అడుగుల సిమెంట్ రోడ్ నార్త్ వెస్ట్ కార్నర్ స్థలం అపార్ట్‌మెంట్స్‌కు, నర్సింగ్‌హోమ్, కమర్షియల్ కాంప్లెక్స్‌కు అనువైనది అమ్మకం. ✆ : 81215 94956 [R-1154791]

LEASE

- భీమవరం, విష్ణు కాలేజీ వెనుక కొవ్వాడలో బాయ్స్ హాస్టల్ లీజుకు కలదు. సంప్ర॥ 8985552878, 9949688295 [G-6780]

Services

BUSINESS

- మేము మీ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము. అలాగే ఏజెంట్లను కూడా ఆహ్వానిస్తున్నాము. ఫోన్ : 9092692403 [HA-110]

Wanted

- రాజమండ్రి లో ఇంటిలోనే ఉంటూ పనిచేయు అడ మనిషి కావలెను. ఫోన్: 9346577337 [HA-2011]
- ఏలూరు తంగెళ్ళమూడి హిమజ ఆసుపత్రి లో పనిచేయుటకు అనుభవం గల GNM నర్సులు, మరియు ఆయాలు కావలెను.(GNM నందు అనుభవం కలిగిన దూరప్రాంతాల వారికి వసతి సౌకర్యం కలదు.) సంప్ర: 9505536397 [P-1214579]
- కోరమండల్ మన గ్రోమోర్ సెంటర్ ఆకివీడు నందు పనిచేయుటకు ఫీల్డ్ అసిస్టెంట్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. అర్హత : ఇంటర్ / డిగ్రీ. సంప్ర: 97047 89505, 99085 77751 [P-1233191]
- మా కంపెనీలో జాబ్ చేయుటకు ఆఫీస్ స్టాఫ్ మరియు సేల్స్ స్టాఫ్ కావలెను. స్త్రీ/పు అభ్యర్థులకు అవకాశాలు కలవు. అర్హత: 10th to Degree శాలరీ 15,000 నుండి 30,000 వరకు. వయస్సు: 20 - 60 సం॥ లు సంప్ర: 72870 70590 [P-1233559]
- Wanted English Social and Primary teachers in vivekananda E.M.H.School Beside over Bridge Bhimavaram. Cont: 92905 84425 [P-12133192]
- Wanted Teachers to Teach Telugu English, Maths, Social for high School (6th to 10th class) and LKG,UKG for Elementary classes. Eluru-1, cell: 82478 43667 [P-1214563]
- Aditya birla health insurance company wanted agency manager QLF any degree age 35 years below (M/F) min 1 year sales exp slry min 3 Lakhs per annum cont: 81256 37125 [P-1214572]
- Lady Teachers to Teach Primary classes all subjects Q:D.Ed, B.Ed, PG Degree Variant primary School R.R.Pet Eluru. Ph:94902 93441, 99085 43399 [P-1233553]
- Wanted Teachers for Kindergarten School. Interview will be held on 28.05.2023 (Sunday) Contact : ✆ 9121327392 [P-1233557]
- RYDEN'S International School, Malakapalli, Thallapudi (M) Wanted Trained Teachers. Attractive Salary. Interview at 10AM on 29th May. Contact : ✆ : 79899 93538 [R-5878]
- తాడేపల్లిగూడెంలో అమెజాన్ ప్రొడక్ట్స్ డెలివరీ చేయడానికి డెలివరీ బాయ్స్ కావలెను. జీతం : 13,000 + పెట్రోల్ ఇవ్వబడును. ఆండ్రాయిడ్ ఫోన్, బైక్ లైసెన్స్ కావలెను. ✆ : 077309 43026, 083330 36124 [R-5889]
- ప్రముఖ manpower supply సంస్థకి మార్కెటింగ్ సిబ్బంది, ఫీల్డ్ ఆఫీసర్లు, సెక్యూరిటీ గార్డ్స్, హౌస్‌కీపింగ్ సిబ్బంది కావలెను. ✆ 97019 50066 [B-128]
- Airtel కంపెనీ యందు రూరల్ ప్రమోటర్స్‌గా పనిచేయులకు ఆసక్తిగల యువకులు కావలెను. Smart Phone, Two wheeler కంపల్సరీ. ✆ 81438 75333, 90523 39801 [B-1193915]
- మా కంపెనీ LED బల్బులు మీ ఇంటివద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000- 20,000/- వరకు సంపాదించండి . వివరాలకై సంప్ర॥ 9000408325 [G-786375]
- మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221307]
- ఫ్రాంచైజ్ ఆఫర్ (పెట్టుబడి లేదు) మార్కెటింగ్ ఫీల్డ్‌లో అనుభవమున్న వారికి మాత్రమే ఫ్రాంచైజ్ ఇవ్వబడును. Mega Group Man Power & Security. Cont : 7032610569, 7093125169. [NA-5635]
- ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786362]
- డైరెక్ట్ జాబ్ 18-50 సం.ల మహిళలు/మా కంపెనీ కొరకు వెంటనే కావలెను. ఉచిత వసతి+భోజనం+ జీతం: 16000-30000 వేల వరకు. స్పాట్ జాయినింగ్. ఫోన్: 8886733005. [H-781493]
- హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం, జీ: 16K-18K విజయవాడ. ఫోన్:9640648899, 9640528899 [HA-206]
- VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను.ఆయా,వార్డ్ బాయ్స్ ,నర్సులు, వంటవారు, RMP. Dr. Q:5th- డిగ్రీ, 10-30వేలు జీతం. భో+రూం ఫ్రీ. Hyd. 7995374999 [HA-209]
- English Teachers' Training to get Trained, Certified & Get Highly Paid Jobs in Top 500 Edu Inst: Cont.9248481331 [HA-11207]
- డాక్టర్ గైనకాలజీ DGO/MS/MD, అర్హత కలిగిన లేడీ డాక్టర్ నిజామాబాద్ కేంద్ర ఆసుపత్రిలో పనిచేయుటకు కావలెను. సంప్ర: డా॥ మోహన్ ఫోన్ : 9676406544. [HA-11210]
- అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పు/ నర్సులు కావలెను. జీతం: 20000/- నుండి 26000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ఫోన్ : 9966568882, 9963489661. [HA-198]
- వెస్ట్ గోదావరి జిల్లా వ్యాప్తంగా పనిచేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. జీతం: 14 వేలు నుండి 27 వేలు, పెట్రోల్ + రీఛార్జ్ అలవెన్స్‌లు కలవు. Q: 10th. సంప్ర॥ 8688344059, 7989274184. 8074091675. delhivery.com [A-836]
- నిడదవోలు, శంకరాపురం, (గ్రామం), యర్నగూడెం రోడ్, హృదయాలయం ఉచిత మానసిక దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలలో పిల్లల సంరక్షణ ఆయాలు స్త్రీ-2 జీతం:15000/- మగ-1, అసిస్టెంట్ టీచర్/వార్డెన్ (స్త్రీ) -2, జీతం: 12000/- డ్రైవర్ జీతం 14000/-, సంప్ర: 63817 04979, 94409 42148 [P-322]
- మా సంస్థ ద్వారా అన్నదేవర పేటలో గల లిమిటెడ్ కంపెనిలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు, సెక్యూరిటీ సూపర్‌వైజర్లు వెంటనే కావలెను. PF కలదు. ఆకర్షణీయమైన జీతం. అర్హత గల వారు క్రింది నెంబరుకు. సంప్ర : 94412 52041 [P-1214580]
- ఏలూరు నేరేళ్ళ రాజా ఆటో మొబైల్స్ మహీంద్రా ట్రాక్టర్స్ షోరూమ్ నందు జాబ్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ఏలూరు, చింతలపూడి. సంప్ర: 93471 12218 [P-874]
- భారత జాతీయ ప్రభుత్వ సంస్థ (IIHR) రూపొందించిన అత్యంత నిత్యావసరమైన హెల్త్ ప్రొడక్ట్స్‌ను మీ సిటీలో మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్(M/F) కావలెను. ఆకర్షణీయమైన ఆదాయం కలదు(60000/-) సంప్ర॥ 9381273113, 8179714596 [G-785817]
- Wanted Teachers (CBSE), NEET & JEE Faculty, S:12-15 Lakhs, Exp.Candidates, Send C.V.Mail ID:dheeranchinnamalaischoolresume@gmail.com, Dheeran Chinnamalai School & Krishnagiri (Dist), Tamilnadu, ✆ +91 94428 82228. [T-1148520]
- జూన్ మొదటివారంలో అమెరికా వెళ్లుతున్న మాకు ఇంటి పనులు చేయుటకు 40-50సం॥ వయస్సుగల ఆడమనిషి కావలెను. USA విజిటింగ్ వీసా కలిగిన వారు మాత్రమే సంప్రదించగలరు. ఫోన్ : 9290415199 [HA-93529]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందిం చాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గడపగడపకు సంక్షేమం


దెందులూరు : గాలాయగూడెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఓ మహిళ ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి


జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం 25వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఓ మహిళకు సంక్షేమ పథకాల వల్ల కలిగిన లబ్ధిని వివరిస్తున్న చింతలపూడి ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా

ఎన్‌సీసీ ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు

నూజివీడు: ఎన్‌సీసీ ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవడతాయని 17వ ఆంధ్రా బెటాలియన్ కమాండెంట్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ రాకేష్ యాదవ్ అన్నారు. స్థానిక ట్రిపుల్‌ఐటీలో 17వ ఆంధ్ర బెటాలియన్ విజయవాడ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ క్యాడెట్‌లకు శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. 572 మంది క్యాడెట్లు పాల్గొన్న ఈ శిక్షణ శిబిరాన్ని జూన్ 4వ తేదీ వరకు కొనసాగనుంది. దీనిలో ప్రతిరోజూ ఫైరింగ్, డ్రిల్, మార్చ్‌ఫాస్ట్, మ్యాప్ రీడింగ్, శత్రు శిబిరాలపై పరిశోధన, ఆటలు, క్రీడలు, ఆత్మరక్షణ, ఆరోగ్య పరిరక్షణ, యుద్ధం, ప్రకృతి వైపరీత్యాల సమయాల్లో సహాయ కార్యక్రమాల నిర్వహణ, నాయకత్వ లక్షణాల పెంపుదల తదితర అంశాలపై శిక్షణనిస్తారు.


నూజివీడు ట్రిపుల్‌ఐటీలో ఎన్‌సీసీ క్యాంప్‌లో మాట్లాడుతున్న రాకేష్ యాదవ్

క్యాడెట్‌లను ఉద్దేశించి రాకేష్ యాదవ్ మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరైన ఎన్‌సీసీపై యువత ఎక్కువ ఆసక్తి చూపుతున్నారన్నారు. జాతీయతాభావం, ఐక్యమత్యం, నైతికతతో పాటు ఆర్మీలో శిక్షణ, సామాజిక సేవల్లో భాగస్వాములు కావడానికి, తామనుకున్న లక్ష్యాలను ఛేదించడానికి ఎన్‌సీసీ సరైన వేదికన్నారు. వచ్చే జనవరిలో ఢిల్లీలో నిర్వహించే రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్‌నకు, తల్‌సైనిక్ క్యాంప్‌నకు అవసరమైన కేడెట్‌లను ఈ శిబిరం ద్వారానే ఎంపిక చేస్తామన్నారు. ఈ శిక్షణ శిబిరాన్ని కాకినాడ గ్రూప్ కమాండర్ కల్నల్ ఏకే రిషి సందర్శించి ఎన్‌సీసీ ప్రాముఖ్యతను క్యాడెట్స్‌కు వివరించారు. ఈ శిబిరానికి డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ సురేంద్రన్, క్యాంప్ అడ్జుడెంట్ లెఫ్టినెంట్ సీహెచ్‌ఎస్‌ఆర్ నవీన్ కుమార్ వ్యవహరించారు. ఈ క్యాంప్‌లో వివిధ పాఠశాలలు, కళాశాలలు నుంచి 12 మంది ఎన్‌సీసీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు

- మరో వ్యక్తి పరారీ, 24 కిలోల గంజాయి స్వాధీనం
- ఏలూరు డీఎస్పీ ఈ.శ్రీనివాసులు వెల్లడి


వివరాలు వెల్లడిస్తున్న ఏలూరు డీఎస్పీ ఈ.శ్రీనివాసులు చిత్రంలో సీఐ చంద్రశేఖర్

ఏలూరు టౌన్ : ఏలూరులో మోటార్‌సైకిల్‌పై గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి, అతని నుంచి 24 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఏలూరు డీఎస్పీ ఈ శ్రీనివాసులు చెప్పారు. శనివారం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వివరాలు వెల్లడించారు. ఏలూరులో గంజాయి రవాణా చేస్తున్నారనే సమాచారంతో ఏలూరు టూటౌన్ సీఐ చంద్రశేఖర్ తమ సిబ్బందితో తంగెళ్లమూడిలోని దాసాంజనేయ స్వామి గుడి వద్ద మాటు వేశారు. అదే సమయంలో పవరపేట ప్రాంతానికి చెందిన రాగి నాగేశ్వరరావు, గేదెల సతీష్ అనే ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై గంజాయిని మూటలుగా కట్టి తీసుకువెళుతుండగా, పోలీసులు వారిని పట్టుకునేందుకు ప్రయత్నించారు. గేదెల సతీష్ మోటారు సైకిల్ నుంచి దూకి పారిపోగా, రాగి నాగేశ్వరరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి రెండు కిలోల బరువు కలిగిన సుమారు రూ.2.40 లక్షల విలువైన 12 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఏలూరు తహసీల్దార్ సమక్షంలో నిందితులను విచారించి వారిపై మేరకు కేసు నమోదు చేశారు.

మరో ఇద్దరిని గంజాయి కేసులో ఇరికించాలని..

తంగెళ్లమూడిలోని శివగోపాలపురం ప్రాంతానికి చెందిన జూలూరు శేషగిరిరావు, జూలూరు గణేష్ అన్నదమ్ములు. వీరు గతంలో నీలిమందు, గుట్కా వ్యాపారం చేస్తుండేవారు. వీరి వద్ద 2020లో డ్రైవర్లుగా నాగేశ్వరరావు, గేదెల సతీష్ పనిచేసి మానేశారు. అనంతరం సతీష్, నాగేశ్వరరావు ఇద్దరూ జూలూరు బ్రదర్స్ వద్ద గుట్కాలు కొనుగోలు చేసి విక్రయిస్తుండేవారు. కరోనా సమయంలో గుట్కా వ్యాపారాన్ని నిలిపివేశారు. ప్రస్తుతం మళ్ళీ గుట్కా వ్యాపారం చేసేందుకు ప్రయత్నించగా జూలూరు బ్రదర్స్ అంగీకరించలేదు. దీంతో కక్ష పెంచుకుని బండిపై గంజాయి తీసుకుని జూలూరు బ్రదర్స్ గోడౌన్‌లో పెట్టేందుకు వెళుతుండగా పోలీసులకు పట్టుబడ్డారు. ఏలూరు డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో టూటౌన్ సీఐ చంద్రశేఖర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.